మినీకథ:



# శుభముహూర్తం - జి.శ్రీనివాస్

"ఒరేయ్! ప్రకాశం లేరా! మొద్దు వెధవ" అన్న బామ్మ కేకలకు వాలు కుర్చీలో సన్నగా కునుకు తీస్తున్న నేను ఒక్కసారిగా ఉలిక్కిపడి లేచాను చిరాకు పడుతూ.

"ఏంటే! ఓ గంట కూడ ప్రశాంతంగా నిదరోని వ్వరు కదా! ప్చ్.... ఏంటి చెప్ప నీ గోల?"

"ఏరా! నా మాటలు నీకు గోల క్రింద ఉందా? వచ్చి చూసుకుంటే మీకు నచ్చితే తాంబూలాలు తీసుకుందాం. అనివాళ్ళ అడ్రసు వ్రాశాడే. అంతా బాగానే ఉంది. అంత పెద్ద చదువు చదివిన కుర్రాడికి కట్నం వద్దంటున్నారంటే ఏదో తిరకాసు ఉంది. కుర్రాడి కేదైనా 'లోపము' ఉందేమో!" అన్న అనుమానాన్ని వెలిబుచ్చారు. బామ్మ , మా ఆవిడ నిజంగా నాకు అదే సందేహం కలిగింది.

నా మనవరాలుకి పంతొమ్మిది వెళ్ళి రేపు ఇరవై వస్తుంది. దీనికి పెళ్ళి సంబంధాలేమైనా చూసి మంచి సంబంధం కుదిర్చి పెళ్ళి చేయాలనే ధ్యాసే లేకుండా పోయిందిరా! నీకు. నేనయితే నా మనవరాలు వయసు నాటికి మీ అక్కను, నిన్ను కనేసి, మూడో కానుపుకు రెడీగా ఉన్నాను" మా అమ్మాయికి జడ వేస్తూ చెప్పింది నాకు. దానికి మా ఆవిడ నాకు అన్నం వడ్డిస్తూనే ముసి ముసి నవ్వులు నవ్వింది. "ఏం మాట్లాడవే, రాయి లాగా?" మళ్ళీ కేకలు ప్రారంభించింది. ఏదో సమాధానం చెప్పేలోపు, "పోస్టు!" అంటూ పోస్ట్ మాన్ నా చేతికి కవరిచ్చి పోయాడు. కవరు చించి చదవనారంభించాను.

"ఉత్తరం ఎక్కడ నుండి రా!" మళ్ళీ బామ్మ కేక.

"మావయ్య దగ్గర నుండే"

"మన" అంజలికి సంబంధం చూడమని చెప్పాను ఏమైనా వ్రాశాడా?"

పెళ్ళి కొడుకు ఇంజనీర్ చదివాడట. మన అమ్మాయికి సరి జోడి, పైసా కట్నం కూడా వద్దం టున్నారు. అమ్మాయి, సాంప్రదాయాలు నచ్చితే చాలట. ఇది చాలా మంచి సంబంధం వెంటనే

"పోనిలే మనవాళ్ళు చాలా మంచి సంబంధం అని వ్రాశారు. వెళ్ళి చూసి వస్తే మంచిది. లేక పోతే మరెవరైనా తన్నుకుపోతారు" అన్నారు మా వాళ్ళంతా.

మీకు చెప్పడం మరిచాను. నాకు జ్యోతిశ్యం అన్నా, ముహుర్తాలన్న గట్టి నమ్మకం. పంచాంగం తీసి లెక్కలు గుణించి నాలుగు రోజుల తరు వాత నా ప్రయాణానికి ముహుర్తం నిర్ణయించినట్టు చెప్పాను బామ్మతో.

నాలుగు రోజులు గడిచాయి. నేను పెట్టుకున్న శుభ ముహూర్తం ప్రకారం ప్రయాణానికి సిద్ధమై బయలుదేరాను. వెళ్ళిన మనిషిని పట్టుమని నాలుగు గంటలు కూడా కాకుండా వెంటనే తిరిగి ఇంటికి రావడంతో ఇంట్లో మా బామ్మ, మా ఆవిడ , పిల్లలు అంతా ఆశ్చర్యపోతూ చూడసాగారు నా వంక. కాళ్ళు చేతులు కడుగుకొని టవల్‌తో తుడుచుకుంటూ వాలు కుర్చీలో వాలిపోయాను.

"వెళ్ళిన పని ఏమయ్యిందిరా! అలా మౌనంగా వచ్చి కుర్చున్నావు" అడిగింది బామ్మ. టీ గ్లాసుతో వచ్చి కూర్చుంది మా ఆవిడ .

"నే ఎక్కిన బస్ మార్గ మధ్యంలో యాక్సిడెంట్ అయ్యింది. బస్సులో వాళ్ళందరికీ చాలా పెద్ద గాయాలయ్యాయి. నేను, మరో ఇద్దరు ఎటువంటి గాయాలు తగలకుండా క్షేమంగా బయటపడ్డాం!"

"ఇంతకీ అమ్మాయి పెళ్ళి సంబంధం ఏమైంది?"

నేను వెళ్ళేసరికి సరిగ్గా మరో సంబంధం కుదు ర్చుకుని తాంబూలాలు తీసుకుంటున్నారు. మనం కుర్రాడికి ఏదైనా లోపమేమో అనుకున్నాం. అదేం లేదు. కుర్రాడు చాలా బాగున్నాడు. అభ్యుదయ భావాలు కలవాడట. అందుకే వరకట్నం వద్ద న్నాడు. నిన్న వెళ్ళి ఉంటే సరిపోయేది. చేతులారా మంచి సంబంధం వదిలేసుకున్నాం." అప్పటికే నా కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. గొంతులో బాధ ధ్వనించసాగింది.

మా వాళ్ళంతా నాకేసి జాలిగా చూడ నారం భించారు. మా అమ్మాయి 'అంజ లి' ముఖంలో భావనలు అదోలా ఉన్నాయి. నన్ను చూసి తలదించుకుని లోపలికి వెళ్లిపోయింది.

"పోనిలేరా! ఈ పెళ్ళి సంబంధం పోతే పోయింది. అలాంటివి కొన్ని వందలుంటాయి. నీకు యాక్సిడెంటులో ఏ దెబ్బలు తగలకుండా ప్రాణాలతో తిరిగొచ్చావు. పదివేలు. అంటూ కన్నీళ్ళు కారుస్తూ నన్ను నుదుటన ముద్దు పెట్టుకుంది బామ్మ తల నిమురుతూ.

"అమ్మాయి ముందు వీడికి దిష్టితీయి, జడు చుకున్నాడో ఏంటో బిడ్డ దిగులుగా ఉన్నాడు. రక్షరేకు కట్టించాలి" తనలో తానే గొణుక్కుంది బామ్మ నిస్సత్తువగా. నేను మళ్ళీ వాలుకుర్చీలో కూలబడ్డాను. నేను పెట్టుకున్న శుభముహూర్త బలం వల్ల యాక్సిడెంట్ నుండి బయటపడ్డందుకు అదృష్టవంతుడ్నో లేక బంగారం లాంటి సంబంధం చేజారినందుకు దురదృష్టవంతుడ్నో నాకిప్పటికి అర్థం కాదు.